## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అచ్చంపేట రూరల్: విద్యుత్ తీగలు మరమ్మతు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శనివారం పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ ఆంజనేయులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అచ్చంపేట టౌన్-2 లైన్ సబ్‌స్టేషన్ నుంచి మెయిన్ రోడ్డు, అటవీశాఖ కార్యాలయం వరకు మధ్యాహ్నం 2 గంటల వరకు, టౌన్-1 లైన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, లింగాల రోడ్డు, వెంకటేశ్వరనగర్ కాలనీ, గోకుల్‌నగర్, చింతల బస్తీ వరకు సాయంత్రం 5:30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

### ఎస్‌ఐగా వసిరాంనాయక్

తెలకపల్లి: మండల ఎస్‌ఐగా వసిరాంనాయక్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఎస్‌ఐ సతీష్ నాగర్‌కర్నూల్‌కు బదిలీ అయ్యారు.

### ఎమ్మెల్యేకు వినతి

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో గౌడ సంఘం భవనం నిర్మించేందుకు స్థలం, నిధులు మంజూరు చేయాలని శుక్రవారం గౌడసంఘం సభ్యులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సాయికుమార్‌గౌడ్, ప్రశాంత్‌గౌడ్, లింగస్వామిగౌడ్, భరత్‌గౌడ్, సాయినాథ్‌గౌడ్ పాల్గొన్నారు.

### రాష్ట్ర కార్యదర్శిగా పాండు

కల్వకుర్తి టౌన్: కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన ఐఎన్‌టీయూసీ విభాగం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కార్యదర్శిగా పాండుగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి పాండుకు నియామక పత్రాన్ని అందజేశారు. మండలంలోని తర్నికల్ గ్రామానికి చెందిన సర్పంచ్ పాండు గౌడ్‌ను నియమించడంపై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

### గులాబీ జెండా ఎగురవేద్దాం

కల్వకుర్తి రూరల్: అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేద్దామని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్, వైస్ ఎంపీపీ గోవర్ధన్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో కుర్మిద్ద గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పర్వతాలు గౌడ్ నియమించారు.

### పరామర్శ

చారకొండ: మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు సిమర్ల నరేందర్ రెడ్డి తండ్రి లింగారెడ్డి శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన దశదిన కర్మకు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సతీమణి గువ్వల అమల హాజరయ్యారు. లింగారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్పంచ్ విజేందర్ గౌడ్, రవీందర్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నరేష్ నాయక్, నాయకులు కొండల్ గౌడ్ ఉన్నారు.

### ఫుడ్ కమిషన్ చైర్మన్‌కు సన్మానం

కల్వకుర్తిరూరల్: ఫుడ్ కమిషన్ రాష్ట్ర చైర్మన్‌గా ఇటీవలే నియామకం అయిన శ్రీనివాస్‌రెడ్డిని శుక్రవారం పట్టణంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. కలిమిచర్ల రమేష్, క్లబ్ కార్యదర్శి శ్రీధర్, కిషన్, తర్నికల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### 'రాజకీయాల లబ్ధి కోసమే కొందరు పార్టీ మార్పు'

ఉప్పునుంతల: రాజకీయాల లబ్ధి కోసమే కొందరు పార్టీ మారుతున్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ సత్తు భూపాల్‌రావు, నాయకులు గోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎంపీపీ, జెడ్పీటీసీ కాంగ్రెస్‌లో చేరినంతమాత్రాన బీఆర్‌ఎస్‌కు ఏమాత్రం నష్టం లేదన్నారు. అవకాశవాదులను ప్రజలు విశ్వసించరన్నారు. మేడమోని శ్రీను పాల్గొన్నారు.

### గురుకుల పాఠశాలలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

కోడేరు: గురుకుల పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకుడు గణేష్, వంశీ, చందుజోష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను వారు సందర్శించారు. ఆరుబయట లైట్లు లేక పాఠశాల ఆవరణలోకి విష పురుగులు ప్రవేశిస్తున్నాయని ఎస్‌ఎఫ్‌ఐ నాయకుల దృష్టికి విద్యార్థులు తీసుకెళ్లారు. ఈ విషయాన్ని సర్పంచ్‌కు చేరవేయగా వెంటనే ఆయన స్పందించి హైమాక్స్ లైట్లను ఏర్పాటుకు కృషి చేశారు. ప్రభుత్వం స్పందించి గురుకుల పాఠశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలని కోరారు.

### బీఎస్పీ అధికారంలోకి రావడం ఖాయం

అచ్చంపేట రూరల్: రాష్ట్రంలో బీఎస్పీ సీఎం అభ్యర్థిగా ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ విజయం సాధిస్తారని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పృథ్వీరాజ్ అన్నారు. శుక్రవారం అచ్చంపేటలోని బీఎస్పీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఇటీవల కొందరు బీఎస్పీ నుంచి కాంగ్రెస్‌లో చేరామని చెప్పుకొంటున్నారని, వారిని గతంలోనే పార్టీ నుంచి సస్పెండ్ చేశామన్నారు. బీఎస్పీపై తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ యోసేఫ్, రామస్వామి, మోత్కూరి నాగార్జున, మల్లయ్య, ఈశ్వర్, జాకీర్‌హుస్సేన్, రమేష్, శ్రీకాంత్, కృష్ణ పాల్గొన్నారు.

# అల్పాహారం పిల్లలకు వరం


పెంట్లవెల్లి మండలం కొండూరు పాఠశాలలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి


అచ్చంపేటలో విద్యార్థినులతో కలిసి అల్పాహారం తీసుకుంటున్న ప్రభుత్వ విప్ బాలరాజు


వెల్దండలో అల్పాహారం అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

అచ్చంపేట రూరల్: అల్పాహార పథకం పేద విద్యార్థులకు వరంగా మారనుందని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో అల్పాహార పథకాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రారంభించారు. విద్యార్థినులతో కలిసి అల్పాహారం ఆరగించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులకు అల్పాహార పథకం వరం లాంటిదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అరుణ, లోక్యానాయక్, ఎంఈఓ రామారావు, హెచ్‌ఎం సరళ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన భోజనం అందుతుందని ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండూరు పాఠశాలలో అల్పాహార పథకాన్ని ఆయన ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం ఆరగించారు. హెచ్‌ఎం శ్రీనివాసులు, రమేష్‌నాయక్, రాష్ట్ర నాయకుడు అభిలాష్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ విజయరామారావు, సర్పంచ్ గోపాల్, మతీన్, రాజేష్, జ్ఞానేశ్వర్, భాస్కర్ తదితర ఉపాధ్యాయులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

వెల్దండ: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు ఆయన అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో సీఎం కేసీఆర్ అల్పాహారానికి శ్రీకారం చుట్టారన్నారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భూపతిరెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం, జనార్దన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంఈఓ శంకర్, హెచ్‌ఎం జైపాల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ప్రజారంగానికి ప్రాధాన్యం

కల్వకుర్తి: ప్రజారంగానికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నూతనంగా మంజూరైన అగ్నిమాపక కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి మహమూద్ అలీ వర్చువల్ ద్వారా ప్రారంభించిన కార్యక్రమానికి రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేతో కలిసి హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నీటి కొరత తీర్చేందుకు రూ.2 లక్షలతో బోరు వేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్, మున్సిపల్ చైర్మన్ సత్యం, కౌన్సిలర్లు, వైస్ ఎంపీపీ గోవర్ధన్, పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, డివిజన్ ఫైర్ అధికారి సందీప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని చౌదర్‌పల్లిలో నూతన ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ భూమిపూజ చేశారు. 60వేల లీటర్ల కెపాసిటీ ఉన్న నీటి ట్యాంక్ నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ గాలమ్మ, నాయకులు భూపతిరెడ్డి, జైపాల్‌నాయక్, బాల్లక్ష్మయ్య, వెంకటయ్య, వార్డు సభ్యులు ఉన్నారు.

### డీసీసీ ఉపాధ్యక్షుడిగా చంద్రమోహన్



అచ్చంపేట రూరల్: అచ్చంపేటకు చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు కపిలవాయి చంద్రమోహన్‌ను డీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు శుక్రవారం డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ నియామకపత్రం అందజేశారు. గతంలో చంద్రమోహన్ పులిజాల ఎంపీటీసీ సభ్యుడిగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, అసెంబ్లీ ఎన్నికల్లో మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్నారు. అచ్చంపేటలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### బాల్య వివాహాలు వద్దు



బల్మూర్: బాల్య వివాహాలను నిర్మూలిద్దామని కోనేరు సంస్థ మొబిలేజర్ ఖయ్యూం అన్నారు. మండలంలోని కొండనాగులలో శుక్రవారం సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల వల్ల కలిగే అనార్థాలపై అవగాహన కల్పించారు. మైనర్లను పనిలో పెట్టుకునట్లు తెలిస్తే హెల్ప్‌లైన్ నెంబర్ 1098కు తెలపాలని కోరారు. ఉప సర్పంచ్ యూసుఫ్, సదార్, అబ్బాస్, ఇద్రిస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఆర్యవైశ్యుల హర్షం

మన్ననూర్: కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని తలకొండపల్లి జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేష్‌ను మిషన్ భగీరథ పథకం నిర్వహణ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమించడంపై రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రీజనల్ చైర్మన్ జూలూరు సత్యనారాయణ, సంబు వెంకటరమణలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఆర్యవైశ్యులను ప్రభుత్వంలో భాగస్వాములను చేయడం సంతోషకరమన్నారు.

### కూలి రేట్లు పెంచాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: గ్రామీణ కూలీలకు కూలి రేట్లు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు చింత ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన కూలీలకు 3 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయనే వెంటనే విడుదల చేయాలన్నారు. నాయకులు నరసింహ, బాలస్వామి, వెంకటయ్య, కృష్ణయ్య, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

### హోదా మార్పుపై..



కొల్లాపూర్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో విధులు నిర్వహించే నర్సింగ్ సిబ్బంది హోదా పేర్లను మార్చడంపై పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో పనిచేస్తున్న నర్సింగ్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. స్టాఫ్ నర్సును నర్సింగ్ ఆఫీసర్, హెడ్ నర్సు సీనియర్ నర్సింగ్ ఆఫీసర్, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2ను డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 1ను చీఫ్ నర్సింగ్ ఆఫీసర్‌గా గుర్తించడంపై సంతోషం వ్యక్తం చేశారు. నర్సింగ్ సిబ్బందిని శుక్రవారం వైద్యులు సన్మానించారు. కార్యక్రమంలో నర్సింగ్ ఉద్యోగులు నర్మద, జమున, వింధ్యావాసిని, సరస్వతి, జ్యోతి, గీతారాణి, సుజాత, కళావతి తదితరులున్నారు.

### పథకాలపై అవగాహన

లింగాల: మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న ఎర్రపెంటలో శుక్రవారం కోనేరు సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం, వైద్య, విద్య తదితర పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఓ ఇమామ్ అలీ, ఏఓ నాగార్జునరెడ్డి, చెంచులు పాల్గొన్నారు.

### మహిళపై కేసు నమోదు

ఉప్పునుంతల: మండలంలోని గుట్టమీది తండాకు చెందిన జర్పుల చిట్టి శుక్రవారం నిషేధిత సారా తరలిస్తుండగా తండా స్టేజీ సమీపంలో పట్టుకున్నట్లు ఎస్‌ఐ గురుస్వామి తెలిపారు. మూడు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు.

### ఆత్మరక్షణపై శిక్షణ

కొల్లాపూర్: పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు శుక్రవారం ఆత్మరక్షణ అంశాలపై మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టు సునీత ఆత్మ రక్షణపై శిక్షణ ఇచ్చారు. మహిళా శిశు సంక్షేమశాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని అన్ని కేజీబీవీల్లో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. బేటీ బచావో, బేటీ పడావో పథకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఓ స్వర్ణలత, ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఆశావర్కర్ల రాస్తారోకో


కల్వకుర్తిలో రాస్తారోకో నిర్వహిస్తున్న ఆశావర్కర్లు


తాడూరులో

అచ్చంపేట రూరల్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశావర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు రాస్తారోకో నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ వారికి సంఘీభావం ప్రకటించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్, రజిత, నిర్మల, మణెమ్మ, లక్ష్మి, సైదమ్మ, శివలీల, బాలమణి పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో రసికాసుల్తానా, వరలక్ష్మి, సుభద్ర, నాగమణి, భూలక్ష్మి, ప్రశాంతి పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కాంప్లెక్స్ ఎదుట ప్రధాన నాగర్‌కర్నూల్, శ్రీశైలం ప్రధాన రహదారిపై ఆశావర్కర్లు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గోపస్ లక్ష్మన్ మద్దతు తెలిపారు.

బిజినేపల్లి: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఆశా వర్కర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ మాట్లాడుతూ ఆశాలకు కనీసం వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

తాడూరు: మండల కేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్న ఆశావర్కర్లకు కేవీపీఎస్ నాయకుడు కాశన్న మద్దతు ప్రకటించారు.

వెల్దండ: మండల కేంద్రంలో ఆశాకార్యకర్తలు చేపట్టిన సమ్మెకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ స్వరూప, సిబ్బంది సంఘీభావం తెలిపారు. స్వప్న, సుజాత, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు ఉన్నారు.

చారకొండ: సమ్మెలో భాగంగా దేవరకొండ కల్వకుర్తి ప్రధాన రహదారిపై ఆశా కార్యకర్తలు బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసులు వారిని శాంతింపజేసి సమ్మె శిబిరానికి తరలించారు. సీపీఐ జిల్లా నాయకులు శ్రీనివాసులు సంఘీభావం తెలిపారు. విద్యారాణి, వలియా, సత్యవతి, సనా, రాములమ్మ, అలివేలు, సువర్ణ ఉన్నారు.

### బ్యాంక్ సేవలపై కళాజాతా

కల్వకుర్తి టౌన్: విద్యార్థులకు డిజిటల్ లావాదేవీలపై అవగాహన అవసరమని ఏపీజీవీబీ మేనేజర్ సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని వైఆర్‌ఎం డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై కళాజాతా ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు టెక్నాలజీని ఉపయోగించుకొని మోసాలకు పాల్పడుతున్నారని ఖాతాదారులు జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ వినోద్ కుమార్, సిబ్బంది రాజు, రాఘవేంద్ర, బద్రి, కళాజాత బృందం పాల్గొన్నారు.

### నేడు సర్వసభ్య సమావేశం

తాడూరు: మండల సర్వసభ్య సమావేశం శనివారం 11 గంటలకు ఎంపీడీఓ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గంగామోహన్ తెలిపారు. సమావేశానికి ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### కాంగ్రెస్ గెలుపు ఖాయం



ఉప్పునుంతల: కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే ఖాయమని మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని పెద్దాపూర్‌లో ఆయన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీ స్కీంలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. గ్రామంలోని బీఆర్‌ఎస్‌కు చెందిన వార్డు మెంబర్ మధుసూదన్‌రావుతోపాటు నాయకులు వెంకటేశ్వర్‌రావు, కాంట్రాక్టర్ మధుసూదన్‌రావు, తిర్పతయ్యయాదవ్, శ్రీశైలం, మల్లయ్య, బాలస్వామి, హుస్సేన్ తదితరులు మాజీ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కట్టా అనంతరెడ్డి, శ్రీనివాసరావు, నర్సింహ్మారావు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం

కోడేరు: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జనుంపల్లి, ఎత్తంలో బ్రిడ్జి నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బావాయిపల్లి బ్రిడ్జి నిర్మాణానికి రూ.6 కోట్లు, ఎత్తం బ్రిడ్జి నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. మసీద్‌ల నిర్మాణం కోసం రూ.2.50 లక్షలు, యాదవుల ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేశానని అన్నారు. అనంతరం కల్యాణలక్ష్మి చెక్కులు, బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్రెమ్మ, సింగిల్ విండో చైర్మన్ చిన్నారెడ్డి, కిషన్‌నాయక్, రఘువర్ధన్ రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, కాశిరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, మేస్త్రీ కుర్మయ్య, జగదీశ్వర్‌రావు పాల్గొన్నారు.

**పరిపాలన సౌలభ్యం కోసమే..**

పెద్దకొత్తపల్లి: పరిపాలన సౌలభ్యం కోసం పంచాయతీ భవనాలు నిర్మిస్తున్నట్లు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జొన్నలబొగుడలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. సర్పంచ్ ఇందిరారవినాయక్, ఉప సర్పంచ్ చొన్నబొజ్జమ్మ, రాంబాబు, వెంకటస్వామి, గోపాల్, నర్సింహ, చక్రాధర్‌గౌడ్, ఈశ్వర్, ఎల్లస్వామి, రాంబాల్, నాగరాజు పాల్గొన్నారు.

### బతుకమ్మ చీరల పంపిణీ

ఉప్పునుంతల: మండలంలోని జప్తీ సదగోడులో బతుకమ్మ చీరలను ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు పంపిణీ చేశారు. ఈజీఎస్ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులను ఎంపీడీఓ పరిశీలించారు. సర్పంచ్ మల్లారెడ్డి, ఈజీఎస్ ఏపీఓ సుదర్శన్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని జొన్నలబొగుడలో శుక్రవారం సర్పంచ్ ఇందిరారవినాయక్ మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయసమితి అధ్యక్షుడు నాగరాజు, మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రావు, రాజేందర్‌గౌడ్, ప్రేమ్‌రాజురావు, రవినాయక్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

లింగాల: మండలంలోని అంబట్‌పల్లి, కొత్తకుంటపల్లి, కోమటికుంట, మగ్దూంపూర్ తదితర గ్రామాల్లో బతుకమ్మ చీరలను మహిళలకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు అందజేశారు. సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

### మోటారు వాహన చట్టాన్ని సవరించాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటార్ వాహన చట్టాన్ని సవరించాలని ఆల్‌ఇండియా ప్రైవేటు రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పొదిల రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఏఓ శ్రీనివాసులుకు వినతిపత్రం సమర్పించారు. ఆటోక్యాబ్, గూడ్స్ వాహనాలు నడుపుతూ కష్టపడి సంపాదించుకున్న సొమ్ము ఫెనాల్టీ, చార్జీలకు సరిపోతుందని ఆరోపించారు. డ్రైవర్‌లకు రూ.10 లక్షల ప్రమాదబీమా ఇవ్వాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కురుమూర్తి, సుధాకర్, భాషా, మల్లేష్, శ్రీనివాస్, వంగసాంభ, శంకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### ఈ ఏడాది నుంచే తరగతులు

కందనూలు: జిల్లాలోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రానికి మంజూరైన నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ ఏడాది నుంచే (2023–24) తరగతులు ప్రారంభం అవుతాయని జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, జనరల్ కోర్సులలో ప్రవేశాలు పొందవచ్చని పేర్కొన్నారు.

### డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ శార్వాణి

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని మాడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ శార్వాణి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఖైరతాబాద్ డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న ఆమె పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మల్లేష్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. అధ్యాపకులు ప్రిన్సిపాల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

### క్రీడాకిట్ల అందజేత



తాడూరు: క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జెడ్పీ సీఈఓ ఉష అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులతోపాటు సర్పంచ్‌లకు స్పోర్ట్స్ కిట్‌లను ఆమె సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిట్లను క్రీడాకారులకు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, వైస్ ఎంపీపీ శివలీల, ఎంపీడీఓ గంగామోహన్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

లింగాల: క్రీడాకారులకు క్రీడాసామగ్రి అందుబాటులో ఉంచాలని ఎంపీపీ లింగమ్మ ఆయా పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు క్రీడా సామగ్రిని కార్యదర్శులకు అందజేశారు. గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గీతాంజలి, ఎంపీఓ కర్ణనాయక్, కార్యదర్శులు పాల్గొన్నారు.

### అనువైన స్థలంలో కార్యాలయం నిర్మించాలి

కోడేరు: అందరికి అనువైన స్థలంలో బస్టాండ్ నిర్మించాలని బీఎస్పీ జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ లింగన్‌గౌడ్, శంకరయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని బస్టాండ్ సమీపంలో నిర్మించాలని కోరుతూ వారు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు దర్గస్వామి, దానయ్య, ఖాజ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ తొమ్మిది రోజులుగా మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. అల్పాహారం పథకం ప్రారంభించినా వంట చేసే వారు ఎవరు లేక విద్యార్థుల ఇబ్బందులు పడుతారన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కవితకు వినతిపత్రం అందించారు.

తాడూరు: వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు భరత్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ఐతోల్, గోవిందాయిపల్లి, అంతారం ప్రభుత్వ పాఠశాలలను ఆయన సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, బాలు, గోపాల్ పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా నిర్వహించారు. సీఐటీయూ నాయకుడు గోపస్ లక్ష్మన్ మద్దతు తెలిపారు. గీతారాణి, స్వప్న, సరస్వతి, ప్రశాంతి, పార్వతమ్మ పాల్గొన్నారు.

# మున్సిపాలిటీకి అధిక నిధులు కేటాయిస్తా

అచ్చంపేట రూరల్: మున్సిపాలిటీకి అధిక నిధులు కేటాయిస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ నర్సింహగౌడ్ అధ్యక్షతన సాధారణ సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. త్వరలో అధునాతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. అంతకుముందు కొందరు కౌన్సిలర్లు పలు సమస్యలను సమావేశ దృష్టికి తీసుకొచ్చారు. విడతల వారీగా అన్ని సమస్యలను పరిష్కరించాలని చైర్మన్ నర్సింహగౌడ్, కమిషనర్ శ్రీహరిరాజును ప్రభుత్వ విప్ ఆదేశించారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ శైలజారెడ్డి, కౌన్సిలర్లు గోపిశెట్టి శివ, రమేష్‌రావు, మనోహర్‌ప్రసాద్, శ్రీనివాసులు, అంతటి శివ, సోమ్లానాయక్, రమేష్‌యాదవ్, గౌరీశంకర్, శ్రీనివాసులు, సునిత, సుగుణ, లావణ్య, మేనేజర్ అనిత, ఏఈ హేమలత, మనోజ, సిబ్బంది పాల్గొన్నారు.

**సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే**

ఈనెల 8న మంత్రి కేటీఆర్ అచ్చంపేటకు రానున్న సందర్భంగా ఏర్పాటు చేస్తున్న సభాస్థలిని పరిశీలించారు. అలాగే ప్రాజెక్టు ఫైలాన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

### విద్యార్థులకు ఇంటర్ విద్య కీలకం



కందనూలు: విద్యార్థులకు ఇంటర్ విద్య కీలకమని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి జి.వెంకటరమణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ విద్యార్థులు, 2023–24 విద్యా సంవత్సరంలో ప్రవేశం పొందిన మొదటి సంవత్సర విద్యార్థులకు ఘనంగా స్వాగత సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జి. వెంకటరమణ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలలో చదివిన వారు, రాజకీయ నాయకులుగా, విద్యావేత్తలుగా, సామాజిక కార్యకర్తలుగా, ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్థిరపడ్డారని గుర్తుచేశారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. రిటైర్డ్ ఉద్యోగి బి నర్సయ్య, బదిలీపై వెళ్లిన అధ్యాపకులు టి.వసంత కుమార్, ఫిజిక్స్ లెక్చరర్ కే నరసింహారావు ఇతర అధ్యాకులను ఆయన సన్మానించారు. ప్రిన్సిపాల్ శ్రీమతి జి. మాధవి, బగవేణి నరసింహులు, లైబ్రేరియన్ కే.రవీందర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జూలరీ ప్రవీణ్ కుమార్, నోడల్ ఆఫీస్ సూపరింటెండెంట్ నిరంజన్, అధ్యాపకులు రవి ప్రకాష్,వెంకట్ రెడ్డి, హరిత, శిరీష, తస్కీన్, హిప్సా, రాజయ్య, విష్ణు పాల్గొన్నారు.